గ్రంథాలయం

సారా స్టువర్ట్

బొమ్మలు: డేవిడ్ స్మాల్







ఎలిజబెత్ బ్రౌన్
ఈ లోకంలోకి
ఆకాశం నుంచి ఊడిపడింది.

ఎలిజబెత్ బ్రౌన్
బక్క పలచన,
చూపు తక్కువ, ఎంతో సిగ్గరి.





ఆమెకి బొమ్మలు అంటే లేదు ఇష్టం,
ఇష్టం లేదు పాటల రాగం.
పిన్న వయస్సులోనే నేర్చుకుంది చదవటం
అందులో ఆమెది ఎంతో వేగం.





మంచంలోకి తీసుకెళుతుంది పుస్తకం,
దుప్పట్లతో చేస్తుంది గుడారం.
టార్చ్‌లైట్ కాంతి వెలుగులో
చదువుతూ పడుతుంది నిద్దురలో.





ఎలిజబెత్ బ్రౌన్
చేరింది వసతి పాఠశాలలో,
పుస్తకాలే ఎక్కువ ఆమె ట్రంకు పెట్టెలో.

ఎలిజబెత్ బ్రౌన్
పుస్తకాలు సర్దింది,
వాటి బరువుకి పైమంచం విరిగింది.





అన్ని తరగతులలో
పిచ్చి గీతలు గీస్తూ కలలు కనేది,
పుస్తక పఠన పోటీలు
ఎప్పుడెప్పుడా అని.





లైబ్రరీ కార్డులు చేసి
అందరికీ పుస్తకాలు ఇచ్చేది,
వాటి కోసం అర్ధ రాత్రుళ్లు వెళ్లి
వాళ్లని ఆశ్చర్య పరిచేది.






ఎలిజబెత్ బ్రౌన్‌కి లేవు ప్రేమ కలాపాలు
పుస్తకాలు ఉంటే ఆమెకి చాలు.
స్నేహితులు రాత్రంతా గడిపేవాళ్లు వినోదాలలో
ఆమె మాత్రం మునిగిపోయేది పుస్తక పఠనంలో.









ఒక మధ్యాహ్నం ఆమె రైలు ఎక్కింది,
ఆ తరవాత దారి తప్పింది.
అమ్మకానికి ఉన్న ఒక ఇల్లు కొనేసింది,
జీవిక కోసం ట్యూషన్లు చెప్పసాగింది.



అన్ని కాలాలలో ఎలిజబెత్ బ్రౌన్
పట్టణంలోకి వెళ్లేది.


ఒకేఒక దానికోసం ఎలిజబెత్ బ్రౌన్
పట్టణంలోకి వెళ్లేది.


కరకరలాడే చిప్స్ కాదు
మెరమెరలాడే బట్టలు కాదు.
నేరుగా పుస్తకాల కొట్టుకి వెళ్లేది
నచ్చిన పుస్తకాలన్నీ కొనేది.





పుస్తకాలతో ఎలిజబెత్ బ్రౌన్ ఇంటికి వెళ్లేది.
వాటిని చదువుతూ రోజంతా గడిపేది.





వ్యాయామం చేస్తూ ఆమె చదివేది,
శీర్షాసనం వేస్తూ కూడా చదివేది.








ఒకసారి కొనటానికి సరుకుల జాబితా రాసింది
దానిని పుస్తకంలో పెట్టుకుని వెళ్లింది.
జాబితా ఎక్కడో పడిపోయింది
సరుకులు కొనకుండానే ఇంటికి వెళ్లిపోయింది.



ఇల్లు శుభ్రం చేస్తూ ఉండేది,
అయినా చేతిలో పుస్తకం ఉండేది.
తుడుస్తూ నడుస్తూ చదివేది
గది గోడలను ఢీ కొనేది.







కుర్చీలలో పుస్తకాల దొంతరలు
నేలంతా పరుచుకుని ఉండే పుస్తకాలు.
ఇంకా ఇంకా పుస్తకాలు చేరుతున్నాయి,
చోటు చాలక అవి జారిపడుతున్నాయి.

టీ కప్పులకు పెద్ద పుస్తకాలు బాగు,
చిన్నారి అతిథులు పుస్తకాలతో ఆడు.





పుస్తకాల గుట్టలు పెరిగిపోతున్నాయి
ముందు తలుపును కూడా అవి మూసేశాయి.


అప్పుడు ఆమె ఒక వాస్తవం గుర్తించింది,
ఇంకొక్క పుస్తకానికి కూడా చోటు లేదని

ఆ మధ్యాహ్నం
ఎలిజబెత్ బ్రౌన్
పట్టణంలోకి వెళ్లింది.

సంతోషంతో పాడుకుంటూ
ఎలిజబెత్ బ్రౌన్
పట్టణంలోకి వెళ్లింది.


ఆమెకి అక్కరలేదు సైకిలు
అవసరం లేదు కొత్త బట్టలు.
కోర్టు భవనాన్ని చేరుకుంది,
“దాన" పత్రాన్ని అడిగి తీసుకుంది.

“ఎలిజబెత్ బ్రౌన్ అనే నేను
నావన్నీ పట్టణానికి ఇస్తున్నాను,”
అంటూ అందులో రాసింది.









ఎలిజబెత్ బ్రౌన్
ఉచిత గ్రంథాలయం






ఎలిజబెత్ బ్రౌన్
తన స్నేహితురాలితో ఉండసాగింది.
ఎంత వృద్ధాప్యం వచ్చినా
చదవటం ఆపేది లేదంది.



ప్రతి రోజూ వాళ్లిద్దరూ
గ్రంథాలయానికి వెళుతూ ఉండేవారు.
చదువుతూ ఉండేవాళ్లు...
చదువుతూ ఉండేవాళ్లు...





చదువుతూనే ఉండేవాళ్లు...

అయిపోయింది.